

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
18 వ వసంతంలోకి


మెదక్


సంగారెడ్డి


సిద్దిపేట

బుధవారం 12 ఫిబ్రవరి 2025

## పరిపాలనా సంస్కరణల అంతర్జాతీయ సదస్సులో పాల్గొన్న మెదక్ జిల్లా కలెక్టర్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి: ఢిల్లీలో జరిగిన తదుపరి తరం పరిపాలనా సంస్కరణల అంతర్జాతీయ సదస్సుకు మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కు ప్రత్యేక ఆహ్వానం అందింది.జిల్లా కలెక్టర్ గా మూడు జిల్లాల్లో పనిచేసిన పాలనాపరమైన అనుభవాలను దేశ విదేశీ ప్రతినిధులతో పంచుకున్నారు.మంగళవారం ఢిల్లీలో ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అడ్మినిస్ట్రేటివ్ సైన్సెస్ మరియు భారత ప్రభుత్వ ఆధీనం లోని పరిపాలనా సంస్కరణల విభాగం (దర్పగ్) సంయుక్తంగా నిర్వహించిన తదుపరి తరం పరిపాలనా సంస్కరణల సదస్సుకు కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రత్యేక ఆహ్వానితుని గా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ సదస్సులో పాల్గొన్న దేశ విదేశ ప్రతినిదుల తో తదుపరి తరం పరిపాలనపై ,గత నాలుగు సంవత్సరాలలో మూడు జిల్లాల్లో కలెక్టర్ గా పాలనా పరంగా గుడ్ గవర్నెన్స్ లో తన అనుభవాలను పంచుకున్నారు . ఆలాగే ఇతర దేశాలలోని పరిపాలన సంస్కరణల గురించి తెలుసుకున్నారు.ఈ సమావేశంలో దేశ విధేశల పరిపాలన సంబందిత ప్రతినిదులు హాజరయ్యారు.



## శాసన మండలి ఎన్నిక పోలింగ్ ప్రక్రియను
### పకడ్బందీ నిర్వహించాలి: అదనపు కలెక్టర్ నగేష్




మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...ఈ నెల 27 న జరుగనున్న మెదక్, నిజామాబాద్ అదిలాబాద్ , కరీంనగర్ గ్రాడ్యుయేట్ కాన్స్టెన్సీ , ఉపాధ్యాయ శాసన మండలి ఎన్నిక పోలింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని. అదనపు కలెక్టర్ నగేష్ తెలిపారు.మంగళవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో మెదక్, నిజామాబాద్ అదిలాబాద్ , కరీంనగర్ గ్రాడ్యుయేట్ కాన్స్టెన్సీ , ఉపాధ్యాయ శాసన మండలి ఎన్నికల నిర్వహణకు విధులు కేటాయించిన పిఓలు, ఏపిఓలు, సెక్టార్, నోడల్ అధికారులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ ఈ నెల 27 న నిర్వహించే మెదక్, నిజామాబాద్ అదిలాబాద్ , కరీంనగర్ గ్రాడ్యుయేట్ కాన్స్టెన్సీ , ఉపాధ్యాయ శాసన మండలిఎన్నికల పోలింగ్ నిర్వహణపై సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.మెదక్ జిల్లా వ్యాప్తంగా పట్టభద్రుల పోలింగ్ కేంద్రాలు-22 ఏర్పాటు చేసినట్లు . ,11,953 మంది ఓటర్లు ,ఉపాధ్యాయ పోలింగ్ కేంద్రాలు-21 ఉండగా , 1281 మంది ఓటర్లు, తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని తెలిపారు. 43 మంది పిఓలు,43 ఏ పీ ఓ . విధులు కేటాయించినట్లు తెలిపారు. పోలింగ్ నిర్వహణలో పిఓలు, ఏపిఓలు, విధులు చాలా కీలకమని తెలిపారు. విధులపై పిఓలు, ఏపిఓలు, ఎన్నికల సంఘం విడుదల చేసిన హ్యాండ్ బుక్ ప్రకారం సమగ్రమైన అవగహన కలిగి ఉండాలని స్పష్టం చేశారు.పిఓలు, ఏపిఓలు, హ్యాండ్ బుక్ ను చదవాలని సూచించారు. పోలింగ్ ప్రక్రియ బ్యాలెట్ పేపరు ద్వారా జరుగుతుందని తెలిపారు. కౌంటర్ ఫైల్ పై ఓటరు యొక్క సీరియల్ నెంబర్, పోలింగ్ కేంద్రం సంఖ్య తప్పకుండా నమోదు చేయాలని అన్నారు. పురుషుల, మహిళా ఓటర్ల సంఖ్యను తప్పక నమోదు చేసుకోవాలన్నారు. బ్యాలెట్ పేపరును ఓటరుకు ఇచ్చేటప్పుడు క్షుణ్ణంగా పరిశీలించి ఇవ్వాలని,ఓటర్లు ఓటు హక్కులో పిఓ ఇచ్చిన వాయిలెట్ కలర్ స్కెచ్ పెన్ ద్వారా ఓటు వేసే వ్యక్తి పేరు పక్కన క్రమసంఖ్య లో. మాత్రమే నంబర్లు వ్రాయాలని తెలిపారు. బ్యాలెట్ పేపర్ జాగ్రత్తగా మడిచి డబ్బాలో వేయించాలని, . పిఓ లతో పాటు పోలింగ్ కేంద్రాలకు ముగ్గురు సిబ్బందిని కేటాయించడం జరుగుతుందని తెలిపారు.ఉదయం 8 నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని తెలిపారు. సాధారణ ఎన్నికల మాదిరి మాక్ పోలింగ్ ఉండదని, కాబట్టి పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో పోలింగ్ బాక్స్ ఓపెన్ చేసి చూపించాలని, దాన్ని విడియో చిత్రీకరణ చేయాలని తర్వాత ఆ బాక్సును సీల్ వేసి క్లోజ్ చేసిన తర్వాత పోలింగ్ ప్రారంభించాలని తెలిపారు.బ్యాలెట్ బాక్సు నిండితే మరొక బాక్సు ఏర్పాటు చేస్తే మొదటి బాక్సు నంబర్ పోలింగ్ కేంద్రం నంబర్ స్పష్టంగా రాయాలని సూచించారు. ఓటర్లు పేరులో తప్పులు ఉంటే,

మిగతా 5లో

## ఇసుక ఫిల్టర్ స్థావరాలపై సంగారెడ్డి జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడులు





మిగతా 8లో

# ఆకునూరు గ్రామాన్ని సందర్శించిన చేర్యాల ఎస్ఐ నిరేష్

చేర్యాల మేజర్ న్యూస్ : చేర్యాల :-ప్రజల రక్షణ మరియు సెన్సాఫ్ సెక్యూరిటీ గురించి సీసీ కెమెరాలు చాలా ముఖ్యం.సీసీ కెమెరాల ఏర్పాటుకు పోలీస్ శాఖకు సహకరించాలి.సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి.గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దు.ఈ సందర్భంగా ఎస్ఐ నిరేష్ మాట్లాడుతూ.పోలీస్ కమిషనర్ మేడమ్ గారి ఆదేశానుసారం గ్రామాలను సందర్శించడం జరుగుతుందన్నారు గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ఆరా తీయడం జరుగుతుందన్నారు. ప్రజల రక్షణ సెన్సాఫ్ సెక్యూరిటీ గురించి సీసీ కెమెరాలు చాలా ముఖ్యమని 24 గంటలు పనిచేస్తాయని సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామ ప్రజలు పెద్దలు వ్యాపారస్తులు ప్రజాప్రతినిధులు సహకరించాలని సూచించారు. గ్రామ ప్రధాన కూడలిలో మరియు ఎగ్జిట్ ఎంట్రీ పాయింట్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం చాలా ముఖ్యమని తెలిపారు. గతంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ప్రకృతి వైపరీత్యాల వల్ల పనిచేయడం లేదని తెలిపారు. గ్రామంలో ఉన్న యువకులు ఏం చేస్తున్నారు అనేది తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలన్నారు. యువకులు గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల బారిన పడకుండా చూసుకోవలసిన బాధ్యత తల్లిదండ్రులకు ఉంటుందని తెలిపారు. యువకులు ఏదైనా మత్తు పదార్థాలు సేవిస్తున్నారని తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని వారిని పిలిచి కౌన్సెలింగ్ నిర్వహిస్తామని తెలిపారు. ప్రభుత్వం నిషేధించిన గుడుంబా నాటు సారాయి తయారు చేయవద్దని సూచించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని బ్యాంకు అధికారులము రు-ణమాఫీ అయిందని కేవైసీ అప్డేట్ చేయాలని కారణాలతో సైబర్ నేరగాళ్లు ఫోన్ చేస్తారు, ఎవ్వరు కూడా బ్యాంకు వివరాలు మీ పర్సనల్ డాటా ను షేర్ చేయవద్దని సూచించారు. రుణమాఫీ విషయంలో ఏదైనా సమస్య ఉంటే నేరుగా బ్యాంకు వెళ్లి బ్యాంకు అధికారులతో మాట్లాడి సమస్యను



పరిష్కరించుకోవాలని సూచించారు. ఆన్లైన్ మోసాల బారిన ఎవరు కూడా పడవద్దని తెలిపారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే 1930 సైబర్ సెల్ జాతీయ హెల్ప్లైన్ నెంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. గ్రామంలో ఎవరు కూడా బెల్ట్ షాప్ నడపవద్దని సూచించారు. గ్రామంలో ఎవరైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహించినట్లయితే మరియు ఎవరన్నా అనుమానాస్పదంగా కనిపించిన వెంటనే డయల్ 100 కు కాల్ చేయాలని సూచించారు.రాబోవు ఎన్నికల సందర్భంగా ప్రజలందరూ కలిసిమెలిసి ఉండాలని ఎన్నికలు వస్తుంటాయి పోతుంటాయి వాటిని అడ్డం పెట్టుకొని గొడవలకు దిగవద్దని శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహించడానికి గ్రామస్తులు సహకరించాలని సూచించారు. ప్రజల సమస్యలు తీర్చడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవల అందిస్తామని తెలిపారు. ప్రజల ధన మాన ప్రాణ రక్షణకు డిపార్ట్మెంట్ ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో ప్రొబిషనరీ ఎస్ఐ మానస రెడ్డి, పోలీస్ సిబ్బంది గ్రామ ప్రజలు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన

### : శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారి హైమావతి



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని రజాక్ పల్లి గ్రామంలో అంగన్వాడి సెంటర్ ను మంగళవారం మహిళా శిశువు సంక్షేమ శాఖ జిల్లా అధికారి హైమావతి, సందర్శించారు.అంగన్వాడి సెంటర్ కు సంబంధించి రికార్డులను పరిశీలించి పిల్లల ఎత్తులు బరువులు తెలుసుకోవడం జరిగింది.అలాగే గర్భిణీ బాలింతలకు గర్భస్థ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు బాలింతలకు పోషకాహారం గురించి పిల్లలకు పాలు పట్టే విధానాన్ని తెలపారు.అలాగే నిర్మాణంలో ఉన్నటువంటి అంగన్వాడి భవనం గురించి డిఈ,ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సి పి డి ఓ స్వరూప, ఐసిడి ఎస్ ,సూపర్వైజర్ లక్ష్మి ఐసి డి ఎస్ సిబ్బంది మధుకర్, అంగన్వాడి టీచర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గులాబీ దళమంతా సిద్ధం ,తప్పదిక యుద్ధం

### రాయికోడ్ మండలం బీఆర్ఎస్ పార్టీ యువనాయకుడు. కర్చల్ దాడువై పవన్ కుమార్

రాయికోడ్,కాంగ్రెసోళ్లు వస్తే ఏదో చేస్తారని ప్రజలు ఆశపడ్డరు కానీ, ఇప్పుడు గోసపడుతున్నారు. ఎలక్షన్ అప్పుడు చెప్పిన మాజీ సీఎం. కెసిఆర్ గారి మాటలు వినకుండా ఓట్లు వేసినా పాపానికి కాంగ్రెస్ ప్రభుత్వం తీరు ఎలా ఊదంటే, రేవంత్ రెడ్డి పాలన చైనా ఫోన్ లా ఉంటే. కేసీఆర్ పాలన ఐఫోన్ లా ఉంది. చైనా ఫోన్ కు ఐఫోన్ కు, ఎంత తేడా ఉంటదో. కేసీఆర్ కు, రేవంత్ రెడ్డికి అంత తేడా ఉంది. చైనా ఫోన్ చూడడానికే బాగుంటుంది. కానీ సరిగ్గా పనిచేయదు. అధికారంలోకి వచ్చి 16 నెలల తర్వాత ప్రజలకు ఇప్పుడు అర్థంమైయింది. రైతుబంధుకు రాంరాం. దళితబంధుకు జైభీమ్ అన్నారు. 24 గంటలు వచ్చే కరెంటు ఆపిండు, కొత్త పింఛన్లు ఇవ్వరు, తులం బంగారం ఇస్తామంటే వీళ్ల సంగతేందో చూద్దామని ప్రజలు ఓట్లేసింర్రు. ఇప్పుడు మొదటికే మోసమైందని బాధపడుతున్నారు. కైలాసం ఆటల పెద్దపాము మింగినట్టున్నది ప్రజల పరిస్థితి. ఎటుపడితే అటు నమ్మి ఓట్లేస్తే ఏమైందో ప్రజలకు తెలిసిపోయింది. 16 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఒక్క రైతుబంధే కాదు. మహిళలకు మహాలక్ష్మి పథకం కింద 2500 ఇస్తాం. రైతులకు 200000 లక్షల రుణమాఫీ చేస్తాం. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తాం. విద్యార్థినులకు స్కూటీ ఇస్తాం. అన్నీపోయి గంగల కలిసినయ్. కరెంట్ కథ మళ్లీ మొదటికి వచ్చింది. మార్చి, ఏప్రిల్లో ఏం జరుగుతదో తెలియకుండా ఉన్నది. ఇదేందని అడిగే నాథుడు లేడు. ఇదేనా రాజ్యం. ఇట్లనే ఉంటదా రాజ్యం. ఇప్పటికి 16 నెలలైంది. గ్రామ పంచాయతీ వ్యవస్థ కూడా కుంటపడిందాన్నారు. కులగణన సర్వే తప్పుడు తడకలు కాకి లెక్కలు. ఇచ్చిన హామీ మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 52 శాతం బీసీలకు రిజర్వేషన్ లు కల్పించాలి. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 2014లో జరిపించిన %ాఖూ% ప్రకారం బీసీలు ముస్లింలలోని బీసీలు కాకుండా 52% అని నిర్ధారణ కాగా, అదిప్పుడు 46%శాతమేనని ప్రభుత్వం వెల్లడించడం, 6% తగ్గించి చూపడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీల జనాభాను తగ్గించి చూపడమే కాక, ఈ తప్పుల తడక సర్వే నివేదికను వ ం ం ( తి వ ం ం డ లి ఆమోదించడం, చట్టసభల్లో ప్రవేశపెట్టి ప్రజలకు తప్పుడు



సమాచారమిచ్చి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడం తీవ్ర అభ్యంతరకరమన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ ను అమలు చేసే ఉద్దేశం ఈ ప్రభుత్వానికి ఏ కోశానా కూడా లేదనేది ఈ అశాస్త్రీయ కులగణన సర్వేతో తేటతెల్లమయ్యిందన్నారు ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం చేస్తే ఊరుకునేది లేదు. ప్రభుత్వం మెడలు వంచేందుకు ప్రత్యక్ష పోరాటాల కోసం బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలె అని. రాయికోడ్ మండలం బీఆర్ఎస్ పార్టీ యువనాయకుడు. కర్చల్ దాడువై పవన్ కుమార్ అన్నారు.

# పోలింగ్ కేంద్రం పరిశీలన



పెద్దశంకరంపేట మేజర్ న్యూస్ : త్వరలో జరగనున్న టీచర్ మరియు పట్టబద్దుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా పోలింగ్ కేంద్రాన్ని తహశీల్దార్ గ్రేసీ బాయ్ . ఏఎస్ఐ.సునీతలు మంగళవారం పరిశీలించారు. పేటలోని మండల పరిషత్ ప్రాథమీక పాఠశాలలో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పోలింగ్ కేంద్రంలో అన్ని వసతులను ఏర్పాటు చేస్తున్నామని వారు తెలిపారు. దీంతో పాటు విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని వారు పరిశీలించారు. కార్యక్రమంలో హెచ్ఎం.చంద్రప్రకాష్, రామక్రిష్ణాగౌడ్, సంతోష్, సిబ్బంది బాగయ్య తదితరులున్నారు.

### స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంతంగా జరగాలి



మద్దూర్/మేజర్ న్యూస్: స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని చేర్యాల సి ఐ ఎల్ శ్రీను అన్నారు. మంగళవారం మద్దూరు మండలంలోని మర్మాముల గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో నేడు జరగబోయే స్థానిక ఎన్నికల్లో ఎలాంటి గొడవలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు కృషి చేయాలన్నారు. ఎలాంటి క్రిమినల్ కేసుల్లో జోక్యం చేసుకోవద్దు అని సూచించారు. రోడ్డు ప్రమాదాలు సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. వాహనదారులు ప్రయాణించేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. అపరిచిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేసి వివరాలు అడిగితే ఎవరు చెప్పకుండా జాగ్రత్త వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ విజయ్ కుమార్ కానిస్టేబుల్ రవి సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి వధువుకు పుస్తె,మట్టెల అందజేత

సిద్దిపేట:మేజర్ న్యూస్:పేదవారికి సహాయ సహకారాలు అందించడంలో ఎంతో సంతృప్తి ఉంటుందన్నారు ఆత్మ రాములు.సిద్దిపేట జిల్లా,చిన్న కోడూరు మండలం,మేడిపల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన జనగామ బూదవ్వ,చంద్రయ్య దంపతుల కూతురు కళ్యాణి పెళ్ళికి పుస్తె,మట్టెలు,పెళ్ళి చీర అందజేశారు అలయన్స్ క్లబ్,సిద్దిపేట జిల్లా స్నేహ క్లబ్ ల ప్రతినిధులు.మంగళ వారం సిద్దిపేట పట్టణంలో దాత చొల్లేటి నాగభూషణం ఇంట్లో జరిగిన ఈ కార్యక్రమంలో అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ ఆత్మ రాములు,స్నేహ క్లబ్ గౌరవ అధ్యక్షులు పోకల సూర్యనారాయణలు మాట్లాడుతూ అలయన్స్ క్లబ్ కమిటీ గౌరవ సభ్యులైన చొల్లేటి నాగభూషణం దంపతుల సహకారంతో ఈ కార్యక్రమం చేపట్టామన్నారు.అలాగే పేదలకు సహాయం చేయుటలో అలయన్స్ క్లబ్,స్నేహ క్లబ్ లు ఎల్లప్పుడు ముందుంటాయన్నారు.ఈ కార్యక్రమంలో దాత చొల్లేటి నాగభూషణం దంపతులు,క్లబ్ గవర్నర్ బాలచంద్రం,ఇంటర్నేషనల్ కమిటీ



వైస్ గవర్నర్ సోమ శివకుమార్,డైమండ్ క్లబ్ అధ్యక్షులు కాచం చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# లీడ్ లైఫ్ హాపీలీ సంస్థ కృషి అభినందనీయం : జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి




సిద్దిపేట:మేజర్ న్యూస్: విద్యార్థుల మేధస్సుకు పదును పెడుతూ పోటీ పరీక్షలు నిర్వహించడం అభినందనీయమన్నారు జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి. సిద్దిపేట జిల్లా,అర్బన్ పరిధిలోని భైరి అంజయ్య గార్డెన్ లో సోమవారం లీడ్ లైఫ్ హ్యాపీలీ సంస్థ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సిద్దిపేట ఎసిపి మధు ప్రారంభించారు. ఈ పరీక్షలో జిల్లాలోని ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలు వందకు పైగా భాగస్వామ్యం కాగా 6,7,8వ తరగతుల నుండి దాదాపు ఐదు వందల మందికి పైగా విద్యార్థులు పోటీ పరీక్షల్లో హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా విద్యార్థినీ,విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి మాట్లాడుతూ ఫాత్ ఫైండర్ పేరిట విద్యార్థినీ,విద్యార్థుల శక్తిసామర్థ్యాలను వెలికి తీసి వారి మేధస్సును పెంపొందించేందుకు ఇటువంటి పరీక్షలు ఎంతో దోహదపడతాయని లీడ్ లైఫ్ హాపీలీ సంస్థ ఫౌండర్ కోణం శ్రీకాంత్,శిరీషల బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్ ఈఓ మాధవరెడ్డి,పలువురు ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు రామస్వామి,తుమ్మల శ్రీనివాస్,దాతలు కాసారం శ్రీకాంత్,మంచాల కృష్ణమూర్తి,మారోజు వనజ,లోకల శ్రీనివాస్,మంచాల శ్రీనివాస్,వడ్లకొండ శ్రీనివాస్,నూనె కుమార్ యాదవ్,అంబిటస్ శ్రీనివాస్ రెడ్డి,పెద్ది కుమార్,ఆర్గనైజింగ్ హెడ్ పంజ రమేష్ యాదవ్,కోఆర్డినేటర్ పెద్దంకుల దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కళాశాలలో ఉత్తమ ఫలితాలు సాధించాలి : జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి మాధవి



రామాయంపేట మేజర్ న్యూస్: రామాయంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉత్తమ ఫలితాలు సాధించాలని మెదక్ జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి మాధవి చెప్పారు. బుధవారం కళాశాలలో జరుగుతున్న ప్రాక్టికల్ పరీక్షా కేంద్రాన్ని ఆమె తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కళాశాల లెక్చరర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. ప్రతి సబ్జెక్టులో విద్యార్థి పాస్ అయ్యే విధంగా వారికి విద్యా బోధన అందించాలని చెప్పారు. ఇంటర్ విద్యాశాఖ కమిషనర్ ఆదేశాలను ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు. ప్రతి లెక్చరర్ విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. 100% ఫలితాలు వచ్చే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని తెలిపారు. ఇట్టి విషయంలో లెక్చరర్లు నిర్లక్ష్యం చేయవద్దని తెలిపారు. ప్రాక్టికల్ పరీక్షలు కళాశాలలో పూర్తయినప్పటికీ విద్యార్థులు వచ్చే నెల మూడవ తేదీ వరకు విద్యార్థులు కళాశాలకు వచ్చే విధంగా చూడాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్, గూడూరి మల్లేశం అధ్యాపకులు ఉన్నారు.

# ప్లాట్ ఓనర్ కు న్యాయం చేయండి కొల్లూరు ఆనంద్ నగర్ వాసుల ఆవేదన

రామచంద్రాపురం మేజర్ న్యూస్ : పైసా పైసా కూడబెట్టి కొనుక్కున్న తమ ప్లాట్లను ఇతరులు వచ్చి ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని ప్లాట్ ఓనర్ అసోసియేషన్ సభ్యులు వాపోయారు తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని కొల్లూరు లో గల ఆనంద్ నగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులు ప్రమోద్ తదితరులు మాట్లాడుతూ గత 40 సంవత్సరాల క్రితం తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని కొల్లూరు గ్రామంలో సర్వేనెంబర్ 24 భూమిలో ప్లాట్లు చేసి అమ్మకాలు చేస్తున్నారన్న చేశారన్నారు అప్పట్లో సొంతింటి కలను కట్టుకోవాలని ఆశతో దాదాపు 30 మంది ఎంతో కష్టపడి ప్లాట్లను కొనుక్కోవడం జరిగిందన్నారు కాగా అప్పట్లో ఎటువంటి అభివృద్ధి లేకపోవడంతో ఆ ప్లాట్లను ఎవరు పట్టించుకోలేరు ప్రస్తుతం కొల్లూరులో భూముల

ధరలు రెక్కలు రావడంతో తమ పార్టీ ప్లాట్లను కాల్ చేసినందుకు కొందరు ప్రయత్నిస్తున్నారు ఇదే విషయం గతంలో అధికారులు నిర్వహించడంతో ప్లాట్లు న్యాయం చేయాలని కోరడం జరిగిందన్నారు ప్రస్తుతం తమ ప్లాట్లను కాపాడుకోవాలని కోసం చిన్నపాటి గదులను నిర్మాణం చేయాలని సంకల్పించి పనులు చేస్తుండగా పోలీసు వాళ్ళు వచ్చి అడ్డుకున్నారని పనులు నిలిపివేయాలని తెలిపారు ఈ భూమిని నగరానికి చెందిన ఒకటి కొనుగోలు చేశారని ఫిర్యాదు మేరకు పనులను నిలిపిస్తున్నట్టు తెలిపారు వాస్తవానికి 1986లో సర్వేనెంబర్ 24 లోని భూమిని రైతులు జిపిఏ చేశారని జిపిఏ చేసుకున్న వారు ప్లాట్లుగా చేసి అమ్మేసుకున్నారని తిరిగి 2005లో రైతులు తిరిగి అదే భూమిని మరి ఒక్కరికి ఒక్కరికి అమ్మినారు అన్నారు ప్రస్తుతం భూములు ధరలు

విపరీతంగా పెరగడంతో తమ ప్లాట్లలో చిన్నపాటి నిర్మాణాలు చేపడుతున్నారని అనుకుంటే తమపై పోజులు కేసులు పెట్టి ఇబ్బంది గురి చేస్తున్నారు వాస్తవానికి విషయంలో న్యాయపరమైన స్థాయికి ఆశ్రయించాలని కోర్టుకు తీర్పు లకు అనుకూలంగా వచ్చిందన్నారు అంతే కాకుండా ఔటర్ రింగ్ రోడ్ లో రెండు కోసం ప్రభుత్వ భూమిని సేకరించగా అందులోనూ ప్లాట్లు అనే ప్లాట్ అనే ఉందన్నారు ప్లాట్లుగా ఉన్న భూమిని అక్రమంగా కొనుగోలు చేసి తమకు న్యాయం చేస్తున్నారని ఆదరి వ్యక్తం అన్యాయం చేసిన వ్యక్తం చేశారు అధికారులు విషయంలో అన్ని పత్రాలను పరిశీలించి ప్లాటుహోదరులకు న్యాయం జరిగే విధంగా చూడాలని చేశారు.

# ఘనంగా రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం

## : హాజరైన మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి







రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో మంగళవారం గౌడ కులస్తుల ఆధ్వర్యంలో శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి,హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాఘమాసంలో గ్రామాలలో జాతర సందడి నెలకొంటుందని మాఘమాసం నుండి మొదలుకొని పౌర్ణమి వరకు గ్రామాలలో గ్రామ దేవతలకు పూజలను అందించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఆ రేణుక ఎల్లమ్మ కృపతో రాష్ట్ర నియోజకవర్గ మండల గ్రామ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్టి విజయలక్ష్మి, మండల అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, బిజ్జా సంపత్, తాజా మాజీ ఎంపిటిసి బాల్ రెడ్డి, మాజీ కో ఆప్షన్ సభ్యులు గౌస్,అబ్దుల్ అజీజ్, రంజిత్ గౌడ్, వెంకటస్వామి గౌడ్, గౌడ కులస్తులు మాజీ ఎంపిటిసి నాళం కిష్టా గౌడ్,జూపల్లి ఎల్లగౌడ్,చాట్లపల్లి లక్ష్మి నారాగౌడ్, బురాని తీర్మామల్ గౌడ్, తిరుమల స్వామి ఆలయ డైరెక్టర్ ఎల్లగౌడ్,గౌడ కులస్తులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని బచ్చురాజుపల్లి గ్రామంలో గ్రామానికి చెందిన రామావత్ పెంటి, కి 15వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును గ్రామ కాంగ్రెస్ నాయకుల చేతుల మీదుగా అందజేయడం జరిగింది. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులకు సహకరించిన మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావుకు గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు రామావత్ వినోద్ నాయక్,శ్రీనివాస్ నాయక్, సీనియర్ నాయకులు సుధా మల్లేశం,శ్రీకాంత్,స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల హామీలపై ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్‌ను నిలదీయాలి



మద్దూర్/మేజర్ న్యూస్ : ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మోసపూరిత హామీలపై ప్రజాక్షేత్రంలో నిలదీయాలని బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మేక సంతోష్ కుమార్ క్లస్టర్ ఇంచార్జ్ ముస్త్యాల బాల్ నరసయ్య లు అన్నారు. మంగళవారం మద్దూరు మండలంలోని రేబర్తి గ్రామంలో ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైంది అన్నారు. రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయిలో నిలదీయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో శివ గారి అంజయ్య, పచ్చిమడ్ల మానస, మంచాల కొండయ్య, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు లింగారెడ్డి, మండల నాయకులు బాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ అందే భూపతి, మాజీ ఎంపీపీ బెల్లం యాదగిరి, పార్టీ నాయకులు భూపతి రెడ్డి, శ్రీనివాస్, చంద్రమౌళి, గవ్వల గణేష్, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ తిరుమల స్వామి ఆలయ హుండీ లెక్కింపు



రామాయంపేట మేజర్ న్యూస్: నిజాంపేట మండల పరిధిలోని శ్రీ తిరుమల స్వామి జాతర బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం తిరుమల స్వామి ఆలయంలో హుండీ లెక్కింపు కార్యక్రమం చేపట్టారు. ఈ హుండీ లెక్కింపులో రూ. 70,545 విరాళంగా వచ్చాయని ఆలయ ఈవో రవికుమార్ తెలిపారు. ఈ డబ్బులను బ్యాంకులో జమ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ ప్రీతి,ఆలయ కమిటీ చైర్మన్ అక్కపల్లి రాంరెడ్డి,మధుసూదన్ రెడ్డి, రంగారావు,సంగమేశ్వర్, ఆలయ డైరెక్టర్లు బాజా రమేష్, తుమ్మల రమేష్,కాకి రాజయ్య,ఎల్లా గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణ నియమావళికి

## అనుగుణంగా విధులు నిర్వర్తించాలి :జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు




సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ....గ్రామపంచాయతీ ఎన్నికలను ఎన్నికల సంఘం నిబంధనల మేరకు చట్టబద్ధతతో కూడిన ఎన్నికల విధులను బాధ్యతగా నిర్వర్తించాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో మంగళవారం స్టేజ్1, స్టేజ్ 2 రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులకు ,జిల్లా పంచాయతీ అధికారి సాయి బాబా ఆధ్వర్యంలో మొదటి విడత శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ లు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సహా య రిటర్నింగ్ అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. ఎన్నికల విధుల నిర్వహణలో ఎంత అనుభవం వున్నా శిక్షణ చాలా అవసరమని అన్నారు . నియమ నిబంధనలపై ఎన్నికల రిటర్నింగ్ అధికారులు , సహాయ రిటర్నింగ్ అధికారులు పూర్తిస్థాయి అవగాహన ఏర్పరచుకోవాలన్నారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి వివాదాలకు తప్పిదాలకు తావు లేకుండా నిబంధనలను తూచా తప్పకుండా పాటిస్తూ ఎన్నికల విధులను జాగ్రత్తగా నిర్వహించాలన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల సంఘం ద్వారా అందించబడిన కరదీపిక (హ్యాండ్ బుక్ ) ను చదువుకుని ఈ.సీ మార్గదర్శకాల మేరకు సజావుగా ఎన్నికలు జరిగేలా కృషి చేయాలని హితవు పలికారు. ఎలాంటి సందేహాలు ఉన్నా, అధికారులను అడిగి నివృత్తి చేసుకోవాలని అన్నారు.సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాల ఎన్నిక కోసం నామినేషన్లు స్వీకరించాల్సిన రోజు నుండి , నామినేషన్ల స్వీకరణ ఉపసంహరణ ప్రక్రియలను మార్గదర్శకాలకనుగుణంగా నిర్వహించాలన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్, వార్డు స్థానాల కోసం పోటీ చేసే అభ్యర్థులు ప్రత్యేకంగా కొత్త బ్యాంకు ఖాతాను తెరువాల్సి ఉంటుందని, ఈ ఖాతా ద్వారానే ఎన్నికల కార్యకలాపాలకు సంబంధించిన లావాదేవీలు జరుపాలని ఈ.సీ నిర్దేశించినందున నామినేషన్ పత్రాల కోసం వచ్చే అభ్యర్థులకు ఈ విషయాన్ని తెలియజేయాలన్నారు. నామినేషన్ల దాఖలు చేసేందుకు వచ్చే అభ్యర్థులతో పాటు వారి ప్రతిపాదకులు స్థానికులేనా అన్నది ఓటరు జాబితా ఆధారంగా నిర్ధారణ చేసుకోవాలన్నారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు అనువుగా ఉండే గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ముందుగానే ఎంపిక చేసుకుని, నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ ప్రక్రియలను ఈ.సీ మార్గదర్శకాలకు అనుగుణంగా రిటర్నింగ్ అధికారులు తమ స్వీయ పర్యవేక్షణలో నిర్వహించాలని సూచించారు. సమయ పాలనను పక్కాగా పాటిస్తూ, నామినేషన్ల స్వీకరణ కేంద్రం గదిలో తప్పనిసరిగా గోడ గడియారం అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. నామినేషన్ లో ఉపసంహరణ కోసం అభ్యర్థులు కాకుండా వారి తరపున ప్రతిపాదకులు వచ్చిన సమయంలో మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతేనే ఉపసంహరణకు అనుమతించాలని కలెక్టర్ రిటర్నింగ్ అధికారులకు



సూచించారు. బ్యాలెట్ పేపర్ లో అభ్యర్థుల పేర్లను అక్షర క్రమం ఆధారంగా వరుసగా ముద్రించాల్సి ఉంటుందని ,ఓటరు జాబితాలోని పేరును అక్షర క్రమం కోసం పరిగణలోకి తీసుకుంటే ఇబ్బందులు తలెత్తేందుకు ఆస్కారం ఉండదని తెలిపారు . అభ్యర్థులు ఎన్ని సెట్ల నామినేషన్ సమర్పిస్తే అన్ని నామినేషన్ల దరఖాస్తులను తప్పనిసరిగా పరిశీలించాలని వాటిలో ఎన్ని ఆమోదించబడ్డాయి ,ఎన్ని తిరస్కరణకు గురయ్యాయి, అందుకు గల కారణాలు ఏమిటి అనే అంశాలను వెల్లడించాల్సి ఉంటుందన్నారు. నోటిఫికేషన్ జారీ చేసిన నాటి నుండి ప్రతిరోజు త్వరితగతిన డైలీ రిపోర్టును ఉన్నతాధికారులకు పంపించాలని, సంబంధిత వెబ్సైట్లో అభ్యర్థుల నామినేషన్ పత్రాలను స్కాన్ చేసి అప్లోడ్ చేయాలని సూచించారు . ఉపసంహరణ ప్రక్రియ ముగిసిన మీదట బ్యాలెట్ పత్రాన్ని జాగ్రత్తగా రూపొందించాలని, పోటీలో ఉన్న అభ్యర్థుల పేర్లు, వారికి కేటాయించిన గుర్తులతో పాటు లినోటాలి సింబల్ ను కూడా తప్పనిసరిగా చేర్చాలని కలెక్టర్ సూచించారు. ఎలాంటి ఆక్షేపణలు తావులేకుండా పూర్తి పారదర్శకంగా ఎన్నికల ను నిర్వర్తించాలని ఎన్నికల అధికారులకు హితవు పలికారు. ఈ శిక్షణ తరగతుల్లో జానకి రెడ్డి, ఈ డి ఎస్ సి కార్పొరేషన్ రామాచారి, ఏ పీ డి బాలరాజు, ఆర్.ఓలు, సహాయ ఆర్.ఓలు,ఎంపీడీఓలు,సంబంధిత ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

## కొత్త రేషన్ కార్డుల గురించి ఆన్లైన్ దరఖాస్తులు




కొల్చారం మేజర్ న్యూస్: తెలంగాణ ప్రభుత్వం రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్న ప్రజలకు ఒక కీలక ప్రకటన చేసింది. ఇకపై కొత్త రేషన్ కార్డుల కోసం ప్రజలు ఆన్లైన్లోనే దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపింది. అంతే కాదు, కొత్త రేషన్ కార్డులు మాత్రమే కాకుండా ఇప్పటికే ఉన్న రేషన్ కార్డుల్లో పేరు మార్పులు, చిరునామా మార్పులు, ఇతర మార్పులు అవసరమైనా వాటిని కూడా ఆన్లైన్ ద్వారా సులభంగా అప్డేట్ చేసుకునే అవకాశం కల్పించింది.ప్రక్రియను మరింత సరళతరం చేసేందుకు ప్రభుత్వం మీ సేవ కేంద్రాల ద్వారా ఆన్లైన్ దరఖాస్తును అందుబాటులోకి తెచ్చింది. ప్రజలు తమ సమీపంలోని మీ సేవ కేంద్రాలను సందర్శించి అవసరమైన మార్పులు, కొత్త దరఖాస్తులను చేసుకోవచ్చని అధికారులు స్పష్టం చేశారు. కొత్త రేషన్ కార్డుల జారీ ఎప్పటికీ కొనసాగుతుందని, దీనికి ఒక నిర్దిష్టమైన గడువు లేదని తెలంగాణ ప్రభుత్వం స్పష్టంగా పేర్కొంది.

అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డు అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేస్తూ, ప్రజలు అనవసరంగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వివరించింది. ప్రభుత్వం చేపట్టిన ఈ నిర్ణయంతో కొత్త రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్న వారికి భారీ ఊరట లభించనుంది.

## స్టాండింగ్ కమిటీ నామినేషన్ వేసిన కార్పొరేటర్ పుష్ప నగేష్




రామచంద్రపురం మేజర్ న్యూస్: హైదరాబాద్ బల్దియాలో ఉన్న జిహెచ్ఎంసి కార్యాలయంలో స్టాండింగ్ కమిటీ మెంబెర్ కొరకు స్టాండింగ్ కమిటీ ఎలెక్షన్ పోటీ చెయ్యడానికి కాంగ్రెస్ పార్టీ తరపున నామినేషన్ దాఖలు చేసి రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పాత్రలను అందచేసిన రామచంద్రపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్.

## సృజనాత్మకతను రేకెత్తించిన ఒరిగామి వర్క్ షాప్

### ● అరుణ్ దేశాయ్ నేతృత్వంలో కాగితం మడతపెట్టే కళపై రెండు రోజుల శిక్షణ





పటాన్ చెరు మేజన్ న్యూస్...హైదరాబాద్ లోని గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ ఇటీవల ఒక స్ఫూర్తిదాయకమైన ఒరిగామి వర్క్ షాపును నిర్వహించింది. ఇది తొలి ఏడాది విద్యార్థులకు కాగితం మడత పెట్టే క్లిష్టమైన కళ, దాని నిర్మాణ అనువర్తనాలను పరిచయం చేయడానికి రూపొందించారు. గణితశాస్త్ర అసోసియేట్ ప్రొఫెసర్, భారతదేశ ఏకైక పేపర్ ఇంజనీర్ అరుణ్ దేశాయ్ నేతృత్వంలో జరిగిన ఈ వర్క్ షాప్ విద్యార్థులకు సృజనాత్మకత, సాంస్కృతిక వారసత్వం, సాంకేతిక నైపుణ్య అభివృద్ధిలపై లోతైన అవగాహనను కల్పించింది. ఆచరణాత్మక కార్యకలాపాల ద్వారా, ఇందులో పాల్గొన్న ఔత్సాహిక విద్యార్థులు ఉపరితల అభివృద్ధి పద్ధతులపై ప్రత్యేక దృష్టితో, ప్రకృతి నుంచి ప్రేరణ పొందిన కాగితం నిర్మాణం, రేఖాగణిత రూపాలకు కట్-ఫోల్డ్-కన్ స్ట్రక్షన్ విధానాన్ని అలవరచుకున్నారు. విద్యార్థులు త్రీడీ పాప్-అప్ నిర్మాణాల యొక్క ఆకర్షణీయమైన ప్రపంచంలోకి కూడా ప్రవేశించి, నిర్మాణ రూపకల్పనలో వాటి ఆచరణాత్మక అనువర్తనాలపై అవగాహనను పెంపొందించుకున్నారు. ఈ వర్క్ షాప్ వాస్తుశిల్పులకు అవసరమైన లక్షణాలైన సృజనాత్మకత, చక్కటి



నైపుణ్యాలను పెంపొందించడమే గాకుండా, బృంద కృషి, వినూత్న ఆలోచనలను కూడా పెంపొందించింది. ఈ కార్యక్రమం కార్యశాలను అసిస్టెంట్ ప్రొఫెసర్లు శ్రుతి గవాలి, నిహారిక కమిసెట్టిల సమన్వయం చేశారు.శ్రమ-నిర్మాణ కార్మికుల సాధికారతపై కార్యశాల హైదరాబాదు లోని గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ ఇటీవల 'శ్రమ-నిర్మాణ కార్మికుల సాధికారత' అనే పరివర్తన వర్క్ షాపును ఎథోస్ ఫౌండేషన్ కు చెందిన గీతా బాలకృష్ణన్ నేతృత్వంలో నిర్వహించింది. ఈ కార్యక్రమం ఆర్కిటెక్చర్ విద్యార్థులు, నిర్మాణ



కార్మికుల మధ్య అర్థవంతమైన సమన్వయాన్ని పెంపొందించే వేదికగా పనిచేసింది. విద్యా అభ్యాసం, వాస్తవ ప్రపంచ నిర్మాణ సవాళ్ల మధ్య అంతరాన్ని తగ్గించింది. ముఖాముఖి, ప్రెజెంటేషన్లు, నిర్మాణ స్థల సందర్శనల ద్వారా, విద్యార్థులు, నిర్మాణ పరిశ్రమ యొక్క సంక్లిష్టతలను ప్రత్యక్షంగా తెలుసుకోవడమే గాక, పరస్పర అవగాహనను పెంపొందించి, సమగ్ర అభ్యాస వాతావరణాన్ని సృష్టించింది. నిర్మాణ కార్మికులతో నేరుగా పాల్గొనడానికి, వారి నైపుణ్యాలు, పోరాటాలు, వారు చేస్తున్న కృషిపై లోతైన అవగాహనను పొందే అవకాశం విద్యార్థులకు కల్పించారు. క్విజ్, బృంద ప్రదర్శన, అభిప్రాయ వెల్లడి వంటి కార్యక్రమాలు వారిని మరింత దగ్గర చేశాయి. నిర్మాణ విద్యకు సమగ్రమైన, సామాజికంగా బాధ్యతాయుతమైన విధానాన్ని ప్రోత్సహించడానికి విద్యా పాఠ్యాంశాలలో ఇలాంటి వర్క్ షాప్ లను చేర్చాలని విద్యార్థులు అభిలషించారు. ఈ ప్రభావవంతమైన కార్యశాలను అధ్యాపక సమన్వయకర్తలు అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సౌపోర్ని పాల్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ అమిత్ భట్టాచార్య సమన్వయం చేశారు.

# శాసన మండలి ఎన్నిక పోలింగ్ ప్రక్రియను

## పకడ్బందీ నిర్వహించాలి: అదనపు కలెక్టర్ నగేష్




ఏదేని గుర్తింపు కార్డు ఆధారంగాధ్రువీకరణ తర్వాత ఓటు హక్కుకు అనుమతించాలని తెలిపారు. టెండర్, చాలెంజ్ ఓట్లు ఏవైనా నమోదు అయితే పోలింగ్ అధికారులకు ఇచ్చే ప్రత్యేక మైన ఎన్వలప్ లలో భద్రపరచాలన్నారు. ఓటర్లకు ఓటు వేసిన తర్వాత ఎడమ చేతి వేలుకు ఇంకును అంటించాలని తెలిపారు. పోలింగ్ రోజున ఓటర్లు సెల్ ఫోన్, పెన్, పెన్సిల్, మంచినీళ్లు బాటిల్స్ తదితర ఎలాంటి వస్తువులను పోలింగ్ కేంద్రం లోపలికి అనుమతించకూడదని తెలిపారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే పిఓలు, ఏపిఓలు, ఓపిఓలు ఇతర ఎన్నికల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కుకు అవకాశం కల్పించడం జరుగుతుందని, పోస్టల్ బ్యాలెట్ కు దరఖాస్తు చేయాలని అన్నారు. ఈ నెల 13 వ తేదీ వరకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును వినియోగించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీవో రమాదేవి, తూప్రాన్ ఆర్డీవో జై చంద్ర రెడ్డి, నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి, ఎన్నికల విభాగం సూపరిండెంట్ శ్రీనివాసాచారి జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి సంబంధిత పిఓలు, ఏపీవోలు నోడల్ అధికారులు పాల్గొన్నారు.



# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో

## బ్లడ్ టెస్ట్ శిబిరం



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్: మండల పరిధిలోని చిన్న కిస్టాపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు, శ్రీజ్ఞానసరస్వతీ ఒకేషనల్ జూనియర్ కళాశాల గజ్వేల్ ఆధ్వర్యంలో బ్లడ్ గ్రూపింగ్ టెస్ట్ శిబిరం మంగళవారం నిర్వహించారు. ఈకార్యక్రమంలోప్రధానోపాధ్యాయులు చెన్న శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం, శ్రీ జ్ఞాన సరస్వతి ఒకేషనల్ కళాశాల ప్రిన్సిపాల్ నీల రమేష్ అధ్యాపకులు రమేష్, దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

# శవ ప్రమాణ స్వీకారం






మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...మెదక్ ప్రభుత్వ వైద్య కళాశాల మొదటి సంవత్సరం విద్యార్థులు ప్రాక్టికల్స్ కి ముందు వారికి విజ్ఞానాన్ని పంచే శవాన్ని ఎల్లప్పుడు గౌరవాన్ని, విధ్నతను కలిగి ఉంటామని క్రుతగ్నులమయి ఉంటామని వైద్య విద్యార్థులు ప్రొఫెసర్లు లా ముందు ప్రతిజ్ఞ చేసారు. ఇ కార్యక్రమ్ లో ప్రిన్సిపాల్, డాక్టర్ రవీంద్రకుమార్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రవిశంకర్, డాక్టర్ జయ, అనాటమీ విభాగం డాక్టర్ అర్చన, ఫిజియాలజీ విభాగం డాక్టర్ శాంతా కుమారి, డాక్టర్ శివదయాళ్, డాక్టర్ కిరణ్ కుమార్ , డాక్టర్ సుమంత్ వైద్య సిబ్బంధి, పాల్గొన్నారు.

# నేటి నుండి శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

- శివరాత్రి వరకు కొనసాగనున్న బ్రహ్మోత్సవాలు
- నాటి నుండి నేటి వరకు వైద్యనాథునిగా భక్తుల నమ్మకం
- భక్తుల కొంగుబంగారమే రామలింగేశ్వర స్వామి నమ్మకం

మద్దూర్/దూళ్మిట్ట,మేజర్ న్యూస్ : ఈనెల 12 నుండి ప్రారంభం కానున్న శ్రీ ప్రముఖ పుణ్యక్షేత్రమైన బెక్కల్ శ్రీరామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు ఆలయ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. దూళ్మిట్ట మండలంలోని బెక్కల్ గ్రామంలో గల రామాచల క్షేత్రంపై శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం క్రీశ 1117 కాకతీయ రాజుల పాలనలో రాణి రుద్రమదేవి చేత నిర్మించబడింది. ప్రస్తుతం బెక్కల్ గ్రామాన్ని ఆ నాటి కాలంలో భద్రంగాపురం పిలిచేవారని ప్రచారంలో ఉంది. ఈ భద్రంగాపురాన్ని కాకతీయ సామంత రాజైన మల్లారెడ్డి తన వంశీల పేరున శివలింగాలను ప్రతిష్టించనున్నట్లు చరిత్ర చెబుతోంది. నాటి నడి నేటి వరకు రామాచల క్షేత్రంపై కొలువుదీరిన శ్రీ రామలింగేశ్వర స్వామిని వైద్యనాథుడిగా భక్తులు కొలుస్తూ ఉంటారు. గ్రహ పీడితులు అనారోగ్యం బారిన పడిన ఎంతోమంది బాధితులు ఆలయంలో 45 రోజుల పాటు దీక్షలు చేపట్టి స్వామి వారిని ఆరాధిస్తుంటారు. ఆలయానికి సమీపంలోనే పోచమ్మ దేవాలయం నిర్మించబడింది. స్వామివారిని దర్శించుకున్న భక్తులంతా పోచమ్మ తల్లిని దర్శించుకుని పవిత్రవుతుంటారు. ప్రతి ఏటా ఫిబ్రవరిలో మాఘ బహుళ శుద్ధ పౌర్ణమి రోజు నడి బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తారు. మొదటి రోజు బుధవారం తెల్లవారుజామున 5 గంటలకు స్వామి వారి మేలుకొలుపు, అనంతరం ఆరు గంటలకు ఉత్సవాలను ప్రారంభిస్తారు. సాయంత్రం బండ్ల సేవ రాత్రి అమ్మాపురం కళాకారుల నాటక ప్రదర్శన చేస్తారు. 13వ తేదీ గురువారం సాయంత్రం స్వామివారికి రుద్రాభిషేకాలు అర్చనలు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం రాత్రికి అమ్మపురం కళాకారులచే నాటక ప్రదర్శన చేస్తారు. 14వ తేదీ శుక్రవారం నాడు స్వామివారికి అర్చనలు అభిషేకాలు రాత్రికి సింధు కళాకారుల నాటక ప్రదర్శన చేస్తారు. 15 తేదీ శనివారం రోజున ఉదయం 8 గంటలకు అమ్మవారికి కుంకుమార్చన అభిషేకం గోత్రనామార్చనలు రాత్రికి సింధు కళాకారులచే నాటక ప్రదర్శన నిర్వహిస్తారు.





16వ తేదీ ఆదివారం అమ్మవారి కుంకుమార్చన అభిషేకం అర్చనలు నిర్వహిస్తారు. 17వ తేదీ సోమవారం రోజున ఉదయం 6 గంటలకు గంగ స్నానం అనంతరం 11 45 ని లకు స్వాతి నక్షత్ర అభిజిత్ లగ్నం నా స్వామివారి కల్యాణోత్సవం అనంతరం అన్నదానం చేస్తారు. 18వ తేదీ మంగళవారం రోజున ఉదయం స్వామివారికి అర్చనలు అభిషేకాలు చేస్తారు. 19 తేదీన సప్తమి బుధవారం రోజు మాదిరిగానే ప్రత్యేక పూజలు చేస్తారు. 20 21న ఉదయం బిల్వార్చనలు రాత్రికి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. 22న శనివారం ఉదయం శంకు బియ్యం సమర్పణ భద్రకాళి అమ్మవారి ఆహ్వాన కార్యక్రమం, ప్రత్యేక పూజలు జరుపబడును. 23న తెల్లవారుజామున 5 గంటలకు అగ్నిగుండం ప్రవేశం అనంతరం వీరభద్ర విజయం గెలుపు కార్యక్రమం జరుపబడును. 24న ఏకాదశ అభిషేకాలు అర్చనలు జరుపబడును. 25న ద్వాదశ అభిషేకాలు అర్చనలు జరపబ. 26 బుధవారం రాత్రి శివరాత్రి సందర్భంగా లింగోద్దవ సమయంలో రామలింగేశ్వర స్వామికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం చేసి అనంతరం రాత్రికి మల్లికార్జున స్వామికి పెద్ద పట్నం గ్రామస్తులచే బోనాల సమర్పణ చేస్తారు. ఈ బ్రహ్మోత్సవాలకు దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల కోసం హైదరాబాద్ వరంగల్ సిద్దిపేట జనగామ హనుమకొండ హుస్నాబాద్ చేర్యాల నుంచి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించారు. ఈ బ్రహ్మోత్సవాలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని దేవస్థానం పాలకమండలి కోరారు.

# సెల్ ఫోన్ వాడకంపై సామాజిక అవగాహన




పటాన్ చెరు. మేజర్ న్యూస్...ప్రస్తుతం వున్నటువంటి సమాజంలో చాలా మంది ప్రజలు బంధాలు, భాందవ్యాలకు విలువ ఇవ్వకుండా "ఫోన్ " అనె తమ జీవితముగా గడిపేస్తున్నారు. ఇటువంటి సందర్భంలో? ప్రజలలో 'ఫోన్' అధికంగా వాడడం వల్ల కలిగే నోమోఫోబియ" పైన అవగాహన కలిగించేందుకుగాను "ద మాస్టర్ మైండ్ స్కూల్ (భానూర్) యాజమాన్య బృందం ప్రిన్సిపాల్ కల్పన శేకదార్, పాఠశాలలోని ఉపాధ్యాయ బృందం వారు మరియు విధ్యార్థులు కలిసి రోడ్ షో మరియు స్కిట్ ద్వారా ఫోన్ అధికంగా వాడడం వల్ల కలిగె నష్టాలను వాహనదారులకు. తెలియజేశారు.



## వైశ్యులు సేవల్లో ముందుంటారు ఉప్పల శ్రీనివాస్ గుప్త - ఐ వి ఎఫ్ ఆధ్వర్యంలో ఫ్రీజర్ అందజేత

గజ్వేల్ మేజర్ న్యూస్: గజ్వేల్ ప్రభుత్వ దావఖాన వద్ద సోమవారం ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో కీర్తిశేషులు గోలి వెంకటేశం, కీర్తిశేషులు తోట భూమలింగం, కీర్తిశేషులు ఆదిమూలం రాములు జ్ఞాపకార్థం, ఫ్రీజర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్త, మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ మానవసేవ మాధవసేవ అని వైశ్యులు వ్యాపార రంగంతో పాటు సేవారంగంలో ముందు ఉంటారని ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో గజ్వేల్ వైశ్య నాయకులు తోట బిక్షపతి, గోలి సంతోష్, ఆదిమూలం నారాయణ సౌజన్యంతో ఫ్రీజర్ అందజేయడం జరిగిందని, అన్నారు. ప్రతి ఒక్కరు సేవ నిరత కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నంగునూరి సత్యనారాయణ, కొడిప్యాక నారాయణ, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు నేతి శ్రీనివాస్, య-ువజన అధ్యక్షులు ఎన్ సీ సంతోష్, కైలాస ప్రభాకర్, అత్తెల్లి కిషన్, ఉత్తనూరి




సంపత్, దొంతుల సత్యనారాయణ, బ్రాహ్మణపల్లి బిక్షపతి, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## పరిశ్రమలో పని చేస్తూ మృతి చెందిన వ్యక్తికి నష్టపరిహారం అందజేత
## : చెక్కును అందించిన కెజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి, గుండ్ల మహేందర్ రెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:పరిశ్రమలో ఏళ్ల తరబడి పని చేస్తూ ప్రమాదవశాత్తు మరణించిన వ్యక్తి కుటుంబానికి బొల్లారంలోని పలువురు నాయకులు పరిశ్రమ యాజమాన్యంతో చర్చలు జరిపి నష్టపరిహారం అందించారు. గతనెలలో బొల్లారంలోని శ్రీ విలాస్ పరిశ్రమలో సుమారు ఇరవై ఏళ్ల నుండి పని చేస్తున్న హరినాథ్ రెడ్డి (54) ఆకస్మికంగా మరణించారు. ఆయన అపస్మారక స్థితిలోకి వెళ్ళగా ఆయనను నగరంలోని ఓ ఆసుపత్రిలో చికిత్స కోసం చేర్పించారు. కాగా చికిత్స పొందుతూ ఆయన మరణించారు. దీంతో ఆయన కుటుంబ సభ్యులు తమకు న్యాయం చేయాలని బొల్లారం నాయకులను ఆశ్రయించారు. బొల్లారం మున్సిపల్ బిజెపి టౌన్ ప్రెసిడెంట్ కెజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి, జిన్నారం మాజీ జెడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి, గుండ్ల మహేందర్ రెడ్డిలు పరిశ్రమ యాజమాన్యంతో చర్చలు జరిపారు. పరిశ్రమ యాజమాన్యం వైద్య ఖర్చులతో సహా మొత్తం ఇరవై రెండు లక్షల రూపాయలు చెల్లించేందుకు అంగీకరించింది. సోమవారం సాయంత్రం పరిశ్రమ యాజమాన్యంతో కలిసి కెజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి, గుండ్ల మహేందర్ రెడ్డిలు మృతుని కుటుంబానికి చెక్కులను అందజేశారు. తమ కుటుంబానికి అండగా నిలిచిన కెజిఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి, కొలన్ బాల్ రెడ్డి, గుండ్ల మహేందర్ రెడ్డి లకు మృతుని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యాయులు అనిల్ రెడ్డినీ పరామర్శించిన మైనంపల్లి,బండారు శ్రీకాంత్ రావు

గజ్వేల్ మేజర్ న్యూస్: గజ్వేల్ నియోజకవర్గం వర్గల్ మండల్ సింగాయపల్లి గ్రామంలో సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అనిల్ రెడ్డి గారి పెదనాన్న గత 4 రోజుల క్రితం మరణించడంతో ఈ రోజు వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి మనోధైర్యాన్ని ఇచ్చిన మైనంపల్లి హన్మంతరావు





గారు,బండారు శ్రీకాంత్ రావు గారు..ఈ కార్యక్రమంలో TPCC మెదక్ జిల్లా DCC అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్,దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి,చిటుకుల మహిపాల్ రెడ్డి,నాయిని యాదగిరి,బయ్యారం మల్లారెడ్డి,బంగారు రెడ్డి,హన్మంత రెడ్డి,రెడ్డమైన లింగం,సత్తాగౌడ్ ,తూంకుంట విష్ణు రెడ్డి,రాజశేఖర్ రెడ్డి,జానీ,ప్రవీణ్,పిట్ల ,నందకుమార్,సల్మాన్,విష్ణు,శ్రవణ్ రెడ్డి,మహబూబ్,వెంకటేష్,ప్రశాంత్,స్వామి ములుగుమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గంగిశెట్టి శ్రీనివాస్ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఖజానాయుముద్దీన్. పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ గోకుల్ యాదవ్ సంగం ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలు



కౌడిపల్లి మేజర్ న్యూస్: కౌడిపల్లి మండలం కేంద్రంలో శ్రీ మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలు భాగంగా సోమవారం నాడు శ్రీ గోకుల్ యాదవ్ సంగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జాతరలో భాగంగా సోమవారం అగ్నిగుండం తొక్కుట మరియు ధ్వజస్తంభం ఉక్కు గొలుసు తెంపుట బోనాలు తిరుగుట ఒగ్గు కళాకారుల ఒగ్గు కథ కార్యక్రమాలు జరిపారు. అలాగే నాలుగవ రోజున మంగళవారం నాగవెల్లి బోనాలు అన్నసంతర్పణ ఐదవ రోజు బుధవారం ఎల్లమ్మ కళ్యాణం బోనాలు ఊరేగింపు ఉంటుందని పేర్కొన్నారు. ఐదు రోజులు పాటు జరిగే జాతర ఉత్సవాలకు భక్తులు పెద్ద ఎత్తున తరలి రావాలని స్వామి వారి ఆశస్సులను పొందగలరని ఈ సందర్భంగా శ్రీ గోకుల్ యాదవ్ సంగం సభ్యులు తెలిపారు.



మెదక్ జిల్లా కొల్చారం మండలంలోని పొతం శెట్టిపల్లి టీ జంక్షన్ వద్ద సి సి మెరాలు ప్రారంభించడానికి వచ్చిన ఎస్పీ డి ఉదయ్ కుమార్ రెడ్డి కి బొకే ఇచ్చి ఆహ్వానిస్తున్న కొల్చారం ఎస్సై మహమ్మద్ గౌస్.






## మండల ప్రాదేశిక సభ్యుల ముసాయిదా పోలింగ్ కేంద్రంల జాబితా ప్రదర్శన

సిర్గాపూర్ మేజర్ న్యూస్: సిర్గాపూర్ మండల ప్రాదేశిక సభ్యుల ముసాయిదా పోలింగ్ కేంద్రంల జాబితా మంగళవారం నాడు మండల కేంద్రం నందు ప్రచురింపబడినది మొత్తం ఎనిమిది ప్రాదేశిక నియోజకవర్గం 51 పోలింగ్ కేంద్రంలో ఏర్పాటు చేయనైనది మరియు ఇట్టి ప్రదేశిక సభ్యులకపోలింగ్ లికేంద్రంలో సంబంధించిన తేదీ13-2-2025 నాడు వివిధ రాజకీయ పార్టీల అధ్యక్షులు వారితోసిర్గాపూర్ మండల సమావేశం మందిరం నందు మధ్యాహ్నం12 గంటలకు సమావేశం ఏర్పాటు చేయననిది కావున తగు సమాచారము నిమిత్తము మీ అందరికీ తెలియపరచడైనది ఎంపీడీఓ మాల్సుర్నాయక్ మరియు ఏపీవో బసవరాజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆటోను ఢీ కొట్టిన బస్సు





కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా కొల్చారం మండలంలోని అప్పాజీపల్లి గ్రామ శివారులో ఆటోను ఢీ కొట్టిన ఆర్ టీ సి బస్సు కొల్చారం నుండి టి ఎస్ 07యు ఏ 8538 నెంబర్ గల అంశాన్ని పల్లి గ్రామానికి చెందిన లంబాడి హరిసింగ్ ఆటో కొల్చారం నుండి మెదక్ వెళ్తుండగా వెనకనుంచి బాన్సువాడ డిపో కు చెందిన ఆర్టీసీ బస్ టి ఎస్ 09జడ్ 8012 నెంబర్ గల ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో రోడ్డు పక్కన ఉన్న చెట్ల పొదల్లోకి వెళ్లి ఆటో పల్టికొట్టింది ఆటోలో ఉన్న పలువురికి గాయాలు తగిలాయి హుటాహుటిన మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించారు బాధ్యతలకు తగు ట్రీట్మెంట్ నిర్వహిస్తున్నారు ఇట్టి వివరాలు ఇంకా తెలియనున్నాయి .

# ఇసుక ఫిల్టర్ స్థావరాలపై
# సంగారెడ్డి జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడులు

◆ సుమారు 6 కోట్ల విలువ గల ప్రాపర్టీ సీజ్..◆ పోలీసుల అదుపులో 32- మంది వ్యక్తులు.

◆ వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ ఐపియస్.



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి.... సంగారెడ్డి మండలం ఇస్మాయిల్ ఖాన్ పేట్, బ్యాతోల్ గ్రామ శివారులలో కొంత మంది ఆక్రమార్కులు ఇసుక ఫిల్టర్ స్థావరాలను ఏర్పాటు చేసుకొని, భూసారాన్ని తగ్గించే విధంగా మట్టిని తవ్వి, అందులోంచి ఇసుకను వడకడుతూ అక్రమ ఇసుక దందాలకు పాల్పడుతున్నారని, మంగళవారం నాడు జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు, స్పెషల్ పార్టీ టీమ్స్ రెండు బృందాలుగా ఏర్పడి ఇస్మాయిల్ ఖాన్ పేట్, బ్యాతోల్ గ్రామ శివారులో గల ఇసుక ఫిల్టర్ స్థావరాలపై దాడులు నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ.చెన్నూరి రూపేష్ ఐపియస్. అన్నారు.ఈ దాడులలో.. ఇస్మాయిల్ ఖాన్ పేట్ గ్రామ శివారులో గల ఇసుక ఫిల్టర్ వద్ద 3-ఇటాచీలు, 2- జేసీబీలు, 5- ట్రాక్టర్, ట్రాలీ, 10-ట్రాక్టర్ ఇంజెన్స్, బ్యాతోల్ గ్రామ శివారులో గల ఇసుక ఫిల్టర్ వద్ద 3-ఇటాచీలను సీజ్ చేయడంతో పాటు మొత్తం 32 మందిని అదుపులోకి తీసుకొని తదుపరి విచారణ కొరకు సంగారెడ్డి రూరల్ పోలీసు స్టేషన్ కు తరలించడం జరిగిందన్నారు. జిల్లాలో ఎవరైనా అక్రమ ఇసుక ఫిల్టర్ స్థావరాలను ఏర్పాటు చేసినట్లు తెలిస్తే అట్టి వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. ఈ టాస్క్ ను విజయవంతం చేసిన టాస్కోఫ్ఫర్స్ సిబ్బందికి మరియు స్పెషల్ టీమ్స్ కు జిల్లా ఎస్పీ అభినందనలు తెలియజేశారు.







## సీసీ కెమెరాలు ప్రారంభించిన ఎస్పీ

### - సీసీ కెమెరా నిఘా నీడలో ఏడుపాయల పరిసర ప్రాంతం

కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా కొల్చారం మండలంలో నీ పోతం శెట్టిపల్లి నుంచి ఏడుపాయల వన దుర్గ భవాని గుడికి వెళ్లే దారిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు ఈ సీసీ కెమెరాలు పతంశెట్టిపల్లి మెయిన్ రోడ్డు నుంచి ఫస్ట్ బ్రిడ్జి వరకు ఉన్నటువంటి వ్యాపార సముదాయాల యజమానులు అందరూ కలిసి ఏర్పాటు చేసినట్టు తెలిపారు 16 సీసీ కెమెరాలు మెయిన్ రోడ్ నుంచి గుడికి వెళ్లే దారిలో ఏర్పాటు చేశారు ఏడుపాయల వన దుర్గ భవాని దేవస్థానానికి చాలా దూరం నుంచి ఇతర ప్రాంతాల నుంచి భక్తులు వచ్చి పోతుంటారు అలాగే హైదరాబాద్ టు మెదక్ వెళ్లే మెయిన్ రోడ్ లో యాక్సిడెంట్ ఇతర అసంఘటిత కార్యక్రమాలకు పాల్పడే వ్యక్తులను సీసీ కెమెరా ద్వారా వ్యక్తులను పట్టుకోవచ్చని ఎస్పీ డి ఉదయ్ కుమార్ తెలిపారు అలాగే ఆటో డ్రైవర్లకు తగు జాగ్రత్తలు చెబుతూ మద్యపానం సేవించి ఆటో నడపకూడదని అటువంటి వ్యక్తులు ఎవరైనా ఉంటే వారి పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో డీఎస్పీ ప్రసన్న కుమార్ మరియు సీఐ రాజశేఖర్ రెడ్డి ఎస్ఐ మహమ్మద్ గౌస్ పాపన్నపేట్ ఎస్ఐ శ్రీనివాస గౌడ్ కొల్చారం ఎస్ఐ మహమ్మద్ గౌస్ మాట్లాడుతూ హైదరాబాద్ నుంచి వచ్చిపోయే భక్తులు చాలా ఎక్కువగా వస్తున్నందువల్ల పొదనిశెట్టిపల్లి టీ జంక్షన్ నుంచి ఫస్ట్ బ్రిడ్జి వరకు సిసి కెమెరాలు ఏర్పాటు చేసిన అక్కడి వ్యాపార సముదాయ యజమానులకు శుభాకాంక్షలు తెలిపారు చాలా దూరం నుంచి



వచ్చి పోయే భక్తులు తగు జాగ్రత్తలు పాటిస్తూ వాహనాలు నడపాలి మద్యపానం సేవించి వాహనాలు నడపకూడదని తెలిపారు సీసీ కెమెరాలు బిగించడం వలన చాలా మేలు జరుగుతుందని హైదరాబాద్ నుంచి వస్తున్న వాహనాలు ఏదైనా యాక్సిడెంట్ జరిగి వచ్చిపోయే వాహనాలు త్వరగా పట్టుకోవచ్చని అసంఘటిత కార్యక్రమాలు చేపడితే సీసీ కెమెరాలకు చిక్కుతారని ఏడుపాయల వెళ్లే దారిలో వ్యాపార సముదాయాల ప్రాంగణంలో వాహనాలు నిలపకూడదని ట్రాఫిక్కు ఎలాంటి ఇబ్బందులకు గురి చేయవద్దని ఇప్పుడు వచ్చే ఏడుపాయల జాతరకు చాలామంది భక్తులు వస్తూపోతుంటారు వారి పట్ల తగు చర్యలు తీసుకొని భక్తులకు సహకరిస్తూ వ్యాపార సముదాయాల యజమానులు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు ఈ కార్యక్రమానికి వచ్చిన ఎస్పీ డిఎస్పి సిఐ ఎస్ఐలకు ఆటో డ్రైవర్స్ మరియు పొదుశెట్టిపల్లి మాజీ సర్పంచ్ నర్సింలు ఏడుపాయల మాజీ డైరెక్టర్ గౌరీ శంకర్ పోలీస్ అధికారులకు శాలువాలు కప్పి సత్కరించారు .

## మాజీ వార్డ్ కౌన్సిలర్ లావణ్య శశిధర్ రెడ్డిని సన్మానించిన కాలనీవాసులు




అమీన్ పూర్ మేజర్ న్యూస్....అమీనుపూర్ మున్సిపాలిటీ 13 వార్డు పరిధిలోని మల్లారెడ్డి నగర్ కాలని, ఎస్.ఎల్.ఎన్. హోమ్స్ గణేష్ మండపంలో ఆత్మీయ సమావేశంలో కాలని వాస్తవ్యులు అమీనుపూర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి. శశిధర్ రెడ్డి , వారి సతీమణి 13 వార్డు మాజీ కౌన్సిలర్ జి. లావణ్య దంపతులను ఎస్.ఎల్.ఎన్. హోమ్స్ హౌస్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, ఉపాధ్యక్షుడు ప్రశాంత్, జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ రాఘవేంద్ర, ట్రెజరర్ నాగయ్య, ఎగ్జిక్యూటివ్ సభ్యులు దీపక్, అభిషేక్, సత్యనారాయణ, సిద్ధ లింగ మరియు కాలనీవాసులు ఘనంగా సత్కరించారు. శశిధర్ రెడ్డి, లావణ్య దంపతులు వారి పదవీ కాలంలో 13 వార్డులో సిసి రోడ్లు, మంచి నీటి పైప్స్, అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ వర్క్స్, తమ సొంత నిధులతో వార్డు పరిధిలో గణేష్ మండపాలు, కమ్యూనిటీ హాళ్లు నిర్మించి 13 వార్డు ప్రజల అభిమానాన్ని పొందిన సందర్భంగా ఎస్.ఎల్.ఎన్. హోమ్స్ కాలనీవాసులు గెట్ టు గెదర్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎల్.ఎన్. హోమ్స్ హౌస్ ఓనర్స్ అసోసియేషన్ వారు శశిధర్ రెడ్డి దంపతులను ఘనంగా శాలువాలతో సత్కరించి "ఆత్మీయ సన్మాన పత్రం" ముద్రించిన జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమం ఒక పండుగలా సాగింది. అసోసియేషన్ అధ్యక్షుడు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ, పటాన్ చెరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ నాయకత్వంలో మరిన్ని మంచి కార్యక్రమాలు చేపట్టాలని, ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. కాలనీవాసుల గెట్ టు గెదర్ కార్యక్రమంలో భోజనాలు ఏర్పాటు చేసుకున్నారు. ఎస్.ఎల్.ఎన్. హోమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ ఆతిథ్యానికి శశిధర్ రెడ్డి దంపతులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## తెలంగాణ బీసీ అధ్యాపకుల సంఘం

### నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన ప్రిన్సిపాల్




జహీరాబాద్ మేజర్ న్యూస్: సంగారెడ్డి జిల్లా జహిరాబాద్ డివిజన్ కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలంగాణ బిసి అధ్యాపకుల సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ 2025 ను ప్రభుత్వ జూనియర్ కళాశాల జహిరాబాద్ ప్రిన్సిపాల్ వెంకటేశం చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ అసోసియేషన్ నాయకులు వెంకటేశ్వర్లు ,తెలంగాణ బీసీ అధ్యాపకుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కాముని సుదర్శన్ నేత,రాష్ట్ర కార్యదర్శి కిరణ్ కుమార్, డివిజన్ బీసీ ఇంచార్జి మోహన్ ,రాష్ట్ర మైనారిటీ నాయకులు ముబీన్,డివిజన్ ఇంచార్జి కిరణ్,ఇతర లెక్చరర్స్,డివిజన్ బీసీ సంఘం మహిళా ఇన్చార్జి పుష్పలత ,తదితరులు పాల్గొన్నారు.

## అదుపుతప్పి కుంటలోకి దూసుకెళ్లిన టిప్పర్

### -తప్పిన పెను ప్రమాదం



జిన్నారం మేజర్ న్యూస్:ముందు వెళ్తున్న వాహనాన్ని ఓవర్ టెక్ చేయడానికి ప్రయత్నించిన ఓ టిప్పర్ ప్రమాదవశాత్తు కుంటలో పడ్డ సంఘటన బొల్లారం పారిశ్రామికవాడలో మంగళవారం చోటుచేసుకుంది.స్థానికుల వివరాల ప్రకారం.. పారిశ్రామిక వాడలోని ఆసానికుంట సమీపంలో టీఎస్ 16 యు బి 3569 నంబర్ గల టిప్పర్ డ్రైవర్ ముందు వెళ్తున్న వాహనాన్ని ఓవర్ టెక్ చేయబోయి అదుపుతప్పి పక్కనే ఉన్న ఆసాని కుంటలోకి దూసుకెళ్లిపడింది. ఈ ఘటనలో టిప్పర్ డ్రైవర్ కు స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. పెను ప్రమాదం తప్పడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. వెంటనే అప్రమత్తమైన స్థానికులు డ్రైవర్ ను చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఆపై పోలీసులకు స్థానికులు సమాచారం అందించారు.

## అప్పుల బాధ తాళలేక

### వ్యక్తి ఆత్మహత్య

కొడిపల్లి మేజర్ న్యూస్: అప్పుల బాధ తాళలేక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని ధర్మసాగర్ గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ధర్మసాగర్ గ్రామనికి చెందిన పెద్ది నాగరాజు ఊర్లో నే రోజు కూలిపని చేసుకుంటూ బతికేవాడని గ్రామ%శీ%లో తెలిసినవారీ వద్ద లక్ష రూపాయల అప్పు చేశాడని ఆ అప్పు ఎలా కట్టాలో అని ఆలోచి%శీ% చేవడని తన భార్య సరిత పిర్యాదు లో తెలిపిందన్నారు. ఆదివారం కౌడీపల్లి లో జరుగుతున్న మల్లన్న స్వామి జాతరకు పిల్లల తో కలిసి ఆదివారం ఉదయమే వచ్చామని అదే రోజు సాయకాలం జాతర ముగించుకొని తన ఇంటి తిరిగి వచ్చి ఇంటి తలుపులు ఎంతసేపు కొట్టిన తెరవక పోవడం తో అనుమానం వచ్చి కిటికీ తెరిచి చూడగా తన భర్త చీరతో ఉరి వేసుకొని ఉండడం చూశానని వెంటనే పక్క వారిని పిలిచి తలుపులు బద్దలుకొట్టి చూడగా అప్పటికే భర్త చనిపోయాడని తెలిపిందని పేర్కొన్నారు. మృతుని భార్య ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ రంజిత్ రెడ్డి తెలిపారు.